# అపాత్రదానం

**-ప్రవీణ**

ఆ రోజు దినపత్రికలోని విశేషాలు చదువుతూనే ఓ కంట అక్కడ పని వాళ్ళు చేస్తున్న పనులు సవ్యంగా జరుగుతున్నాయో లేదోనని కనిపెడుతూ పడక కుర్చీలో కూర్చుని వుంది సరస్వతమ్మగారు. సంక్రాంతి పండుగ దగ్గరకు రావడంతో ఆ పండక్కని ప్రత్యేకంగా చేయాల్సిన పిండి వంటలు కోసం దినుసులన్నీ సిద్ధం చేయిస్తోంది ఆవిడ. సంక్రాంతి పండుగకు బెల్లం పాకంలో వేయించిన నువ్వులు వేసి లడ్డూలు కడతారు. సజ్జల పిండిలో నువ్వులు వేసి కరకరలాడే రొట్టెలు చేస్తారు.

అక్కడ నలుగురు పనివాళ్ళు తమ తమ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. వంటమనిషి మణెమ్మ చింతకాయ పచ్చడికోసం చింతకాయలు తొక్కు తీస్తోంది. నాగమ్మ సజ్జ పిండి విసురుతూ కూర్చుంది. ఇంకా ఇద్దరు మనుషులు నువ్వులు బాగు చేస్తున్నారు.

"వేగంగా కానియ్యండ్రా. ఏమే నాగీ! చేతుల్లో బలం లేనట్టు పిండి విసిరే జోరు తగ్గిందేం. ఒసేయ్ అక్కడక్కడా నువ్వుల్లో ఇంకా మెరిగెలు కనబడుతూనే వున్నాయి. జాగ్రత్తగా బాగు చేయండి" ఇలా చెబుతూనే ముందు వరండాలోకి తొంగి చూసింది.

అక్కడ వాలు కుర్చీలో వారపత్రికలోని కథలు చదువుతూ కాళ్లూ రెండూ ఒకదానిపై ఒకటి మెలిక వేసి బార్లా జాపి చాలా నిర్లక్ష్యంగా ఈ లోకం పట్టనట్లుగా కూర్చుని వుంది వినీత. సరస్వతమ్మగారి ఒక్కగానొక్క కొడుకుని పెళ్లాడి కోడలిగా ఆ ఇంట్లో అడుగుపెట్టిన వినీతకు కాస్త పెడసరితనంతోపాటు ఒకపాలు అహంకారం కూడా ఎక్కువే.

నడమంత్రపు సిరితో తలతూగుతున్న వినీత తండ్రి శేషయ్యకు ముగ్గురు మగపిల్లల తరువాత కలిగిన కూతురంటే వల్లమాలిన ప్రేమ. ఆ ఇంట మహాలక్ష్మిలా వినీత పుట్టిన తరువాతే తన దశ తిరిగి శ్రీమంతుడయ్యాడు. దాంతో ఆమె పాడింది పాట ఆడింది ఆటగా సాగి పెంకిగా తయారయ్యింది.

ఆమె ఇంటర్ పాసయి బిఏ మొదటి సంవత్సరంలో ఉండగానే శేషయ్య పెళ్లి ప్రయత్నాలు చేయ సాగాడు. కానీ ఆ హైదరాబాద్ అబ్బాయి లావుగా ఉన్నాడు, వైజాగ్ అతనికి బట్టతల, కరీంనగర్ అతను పొట్టి, గుంటూరు వారబ్బాయికి గూని... ఇలా వచ్చిన సంబంధానికల్లా వంక పెడుతూ కాదంటున్న వినీత ధాటికి జడిసి ఎవరూ సంబంధాలు చెప్పడానికి ముందుకు రావడంలేదు. ఉరుములేని వానలా ఒక రోజు పెళ్లిళ్ల పేరయ్య ఊడిపడ్డాడు.

"బాబుగారూ! మీ అమ్మాయికి భేషైన సంబంధం తెచ్చాను. వరంగల్ దగ్గర ఏటూరునాగారం. రాఘవరావుగారి ఏకైక కుమారుడు. తండ్రి పోయినా తల్లి అతన్ని ప్రయోజకున్ని చేసింది. అగ్రికల్చర్ బిఎస్సీ కోర్సు చదివాడు. బోలెడంత భూమి, మామిడితోటలు, రైస్‌మిల్లు, లంకంత ఇల్లు, నౌకర్లూ, చాకర్లూ. ఇవే కాకుండా సర్వీసు బస్సులు, నగదు. అన్నింటికంటే మించి ఏ వ్యసనాలు లేని అందమైన కుర్రాడు" అతడిలా అంటుండగానే అక్కడే వున్న వినీత గభాల్న అతని చేతిలో వున్న అబ్బాయి ఫోటో లాక్కుని చూసింది. నిజమే... పేరయ్య అన్నట్లుగానే అతను చాలా బాగున్నాడు. ఆడపిల్లల హృదయాల్లో గులాబీలు పూయించే మగసిరితో కూడిన చిరునవ్వు, అతని చురుకైన కళ్ళు వినీత హృదయాన్ని ఇట్టే దోచుకున్నాయి.

"ఒక్క మాట బాబుగారూ! అబ్బాయి మీ అమ్మాయికి అన్నివిధాల ఈడూజోడూ. కానీ..." అంటూ నసిగాడు పేరయ్య.

"నసగడమెందుకు చెప్పవయ్యా. కట్నకానుకల ఆశ బాగా ఉందా? దానికేం లోటు లేదు. వాళ్లడిగినవన్నీ ఇస్తాను" అన్నాడు దర్పంగా శేషయ్య.

"కాదు బాబుగారూ. వాళ్లసలు కట్నం మాటే ఎత్తలేదు. కానీ ఆ అబ్బాయి బస్తీలో ఒకరి చేతికింద ఉద్యోగం చేయకుండా ఉన్న ఊళ్లోనే వ్యవసాయం చేస్తూ తనకున్న ఆస్తి వ్యవహారాలు చూసుకుంటూ ఉంటాడుట" అన్నాడు కాస్త బెదురుతూనే.

ఆ మాట వింటూనే నీరసపడిపోయాడు శేషయ్య. "ఇదేంటయ్యా... కొండంత రాగం తీసి పిచ్చి పాట పాడినట్లుగా వుంది. ఈ కాలంలో బస్తీలో పెరిగిన పిల్లలు అమెరికా వెళ్లాలనుకుంటున్నారేతప్ప ఊళ్లల్లో ఎవ్వరైనా ఉంటున్నారా. భలే సంబంధం తెచ్చావులే" అన్నాడు వెటకారంగా.

"నాకీ సంబంధం ఇష్టమే నాన్నా. నేనీ అబ్బాయిని పెళ్లి చేసుకుంటాను" వినీత మాటలు విని అందరూ సంభ్రమాశ్చర్యాలతో నమ్మలేనట్లుగా ఆమె వంక చూసారు.

"నిజంగా నాన్నా. నాకితడు బాగా నచ్చాడు. నాకీ పెళ్లి సంబంధం ఖాయం చేయండి" అంటూ మరో మారు ఎవ్వరూ ప్రశ్నించకుండా నొక్కి మరీ చెప్పి లోపలకు వెళ్లిపోయింది.

ఇక రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవే ముందీ అన్నట్లుగా శేషయ్య తన కూతురు పెళ్లి అంగరంగ వైభవంగా జరిపించి బోలెడంత కట్నం, లెక్కలేనన్ని కానుకలు, ఘనంగా చీర సారెలతో కూతుర్ని అత్తవారింటికి సాగనంపాడు.

★★★

అత్తవారింటికి వెళ్లిన వినీతకు పల్లెటూరయినా అక్కడ ఎటువంటి లోటులేదు. లంకంత ఇల్లూ, నౌకర్లు, చాకర్లు, తిరగడానికి కారు, బెడ్‌రూంలో ఏసీ, చూడడానికి టీవీ, కోరిన వంటలు చేయించి పెట్టే అత్తగారూ, అన్నింటికంటే ముఖ్యంగా తనను ప్రేమగా చూసుకునే భర్తా... ఇన్ని ఉన్నా ఆమెకు మింగుడుపడని విషయం ఒకటుంది. అది ఆమె అత్తగారు. అలా అని ఆమె తనని కష్టపెట్టే గయ్యాళి అత్తకాదు. కానీ ఆ ఇంట్లో నౌకర్లంతా ఆమె కనుసన్నలలో మెదులుతారు. ఆ ఊరి జనం అంతా ఆమె అడుగులకు మడుగులొత్తుతారు. అదెలా సాధ్యం? తన తండ్రి కాసుల గలగలముందు కూడా ఇంత మందీమార్బలం తల వంచరు. అలా అని ఈవిడ పెద్ద దానకర్ణురాలేమీ కాదు. ఎవరికేం పెట్టాలన్నా ఆచితూచి పెడుతుంది. అందరూ ఆమెకెందుకు పొగడ్తల నీరాజనాలు పట్టి దేవతలా చూస్తారో అర్థం కాదు.

అసలే కోతి ఆపైన కల్లు తాగిందన్నట్లుగా ఉంది వినీత పరిస్థితి. ఆమె మొదలే అహంకారి. ఆపైన అత్తగారిపై ఒకలాంటి ఈర్ష్యను పెంచుకుంది. ఈ ఇంటికి ఆమెలాగే తనూ వచ్చింది. అదీగాక తను బోలెడంత ఐశ్వర్యాన్ని మోసుకువచ్చింది. తనకేం తక్కువ. తన దగ్గరున్న డబ్బు వెదజల్లి అయినా ఈ జనాన్ని తనవైపు తిప్పుకోవాలి. అసలు ఇంత వయసు వచ్చాక ఆమెకెందుకీ పెద్దరికం? కోడలు

వచ్చిందని బాధ్యతంతా తనకు అప్పజెప్పి కృష్ణా రామా అనుకుంటూ హాయిగా కూర్చోవచ్చుగా. వినీత కళ్లు పుస్తకంవైపు చూస్తున్నా తలనిండా ఇలాంటి పిచ్చి ఆలోచనలు ముసురుతున్నాయి.

ఇంతలో బుట్టనిండా మొక్కజొన్న కండెల్ని తీసుకుని తమ పొలంలో పనిచేసే అమ్మాయి లోపలికొచ్చింది.


"అమ్మగారూ" అంటూ పిల్చింది.

అక్కడే వున్న వినీతకు చిర్రెత్తుకొచ్చింది. తనక్కడే ఉన్నా కూడా దాటేసుకుని మరీ అమ్మగారు అంటూ లోపలికి వెళ్లిబోవడం ఆమెకు నచ్చలేదు.

"ఏంటి ఏం కావాలి?" అన్నది తనే.

"ప్రకాశ్‌బాబుగారు పొలం నుండి మొక్కజొన్న కండెల్ని తెంపించి పంపారమ్మా. పెద్దమ్మగారిని కలసి ఇచ్చి రమ్మన్నారు" అన్నది.

"సరేలే. అక్కడ పెట్టి వెళ్లు" అన్నది ఆ పిల్లను పరీక్షగా చూస్తూ. సుమారు పధ్నాలుగేళ్లు ఉంటాయేమో నల్లటి మెరుస్తున్న చర్మం, కళగల మొహం, కాస్త చింపిరి జుట్టు, నీలంరంగు పూల లంగా, ఎర్రని జాకెట్టు వేసుకుని వ ౦ ది.



ఆమె దృష్టి ఆ పిల్ల జాకెట్టుపై నిలిచింది. దాని ఎదిగిన ఛాతీని ఆ జాకెట్టు దాచలేకపోతోంది. వినీత దృష్టి ఎక్కడుందో గమనించిన ఆ పిల్ల అసంకల్పితంగా చటుక్కున తన రెండు చేతులతో ఛాతీని కప్పే ప్రయత్నం చేసింది. లోపల్నుండి వరండాలోకి దృష్టి సారించిన సరస్వతమ్మకి సమస్య ఏంటో అర్థమయింది. ఆమె వెంటనే "నాగీ! నా బీరువాలో ఎర్రరంగు చీర వుంటుంది. ఇలా తీసుకురా" అని పురమాయించి "నీలీ ఇలా రావే" అంటూ ఆ పిల్లని లోపలికి పిలిచింది ప్రేమగా.

ఇంతలో నాగమ్మ చీర తెచ్చి సరస్వతమ్మకి ఇచ్చింది. ఆమె ఆ చీరని చటుక్కున రెండు భాగాలుగా చించి ఒక భాగాన్ని నీలి లంగాకి దోపి ఓణిలా ఛాతిపై నించి వేసింది. ఇంకో భాగాన్ని మడిచి నీలి చేతికిస్తూ "దీనికి జోడిలా వుంటుంది వాడుకో" అంది.

సరస్వతమ్మగారు చేసిన పనికి నీలి కళ్ళు ఆనందంతో తళతళలాడాయి. అది ఆమె కాళ్లకు దండం పెట్టి "ఎల్లొస్తానమ్మగారూ" అంటూ వెళ్లిపోయింది.

పాపం చాలీ చాలని బట్టలు ధరించి డేగల్లాంటి చూపుల మధ్య పని చేయడానికి ఇబ్బంది పడుతుంటే మొక్కజొన్న కండెలు పంపే నెపంతో దాన్ని పంపాడు. తను దాని పరిస్థితి చూసి సాయం చేస్తానే ఉద్దేశ్యంతోనే తనను కలవమని మరీ చెప్పి పంపాడు ప్రకాశ్ అనుకుంది ఆమె.

"తల్లి సావగానే నీలి తండ్రి రెండో పెళ్లి సేసుకుని దీన్ని పూర్తిగా పట్టించుకోవడం లేదమ్మగారూ. మరే దానికెవర్నో సూసి పెళ్లి సేయించి పంపండమ్మా" అంటున్న నాగమ్మ మాటలు విని-

"అవునే నేనూ అదే అనుకుంటున్నాను" అంటూ మణెమ్మ వైపు తిరిగి "నీ కొడుకు బాబుతో చెప్పి బళ్లో కొలువు పెట్టి స్తా న ౦. నీలిని వాడికి

## పూర్వాశ్రమం

''వీడి దుంపతెగ. ఇంకా ఈ టీవీ సీరియల్స్ ఎంతకాలం? తొమ్మిదివందల తొంభై తొమ్మిదో ఎపిసోడ్. ఇదివరలో ఈ సీరియల్ నిర్మాత ఏం చేసేవాడు?'' అడిగాడు తన మిత్రుడు సుబ్బారావుని అప్పారావు.

''పూర్వాశ్రమంలో జీళ్ళు తయారుచేసి అమ్మి లాభాలు గడించి తరువాత చూయింగ్ గమ్ ఫ్యాక్టరీ పెట్టి ఆ లాభాలతోనే ఈ సీరియల్ నిర్మించాడు'' బదులిచ్చాడు సుబ్బారావు.

**-అద్దంకి శ్రీరామచంద్రమూర్తి**
(హైదరాబాద్)

## ఆవిడ

''మేనేజరుగారిని కలవాలి. వీలవుతుందా?'' అడిగింది మీనాక్షి.

''తప్పకుండా. అందమైన ఆడవాళ్లని కలవాలంటే మా మేనేజరుగారికి ఎప్పుడూ వీలవుతుంది'' చెప్పాడు ప్యూను.

''సరే అయితే వెళ్లి చెప్పు మీ ఆవిడ వచ్చిందని!''

## భోజనం


''నాన్నా...నాన్నా... మీ ప...'' అని ఏదో చెప్పబోయాడు కొడుకు.

''ఎన్నిసార్లు చెప్పాలి భోజనం చేసేటప్పుడు మాట్లాడకూడదని'' అన్నాడు తండ్రి కోపంగా.

''ఊ... ఇప్పుడు చెప్పు. ఇందాక ఏం చెప్పాలనుకున్నావు?'' భోజనం పూర్తయ్యాక అడిగాడు.

''ఏంలేదు. మీరు తింటున్న పప్పులో ఈగ పడి ఉందని చెప్పాలనుకున్నాను.''

**-చిత్రిక కృష్ణమూర్తి** (ఒరిస్సా)




చేసుకోరాదుటే. అది కూడా ఒళ్ళు దాచుకోకుండా పని చేస్తుంది'' అన్నది సరస్వతమ్మగారు.

"నేనూ అదే అనుకుంటున్నానమ్మా. మా మావ సెవిలో కూడా ఓ మాట సెప్పి సూత్తాను" అన్నది.

తన కళ్లముందే జరిగిన ఈ సంఘటన చూసి విస్తుపోయింది వినీత. నీలని తనే ముందుగా చూసింది. దాని వంటిమీద గుడ్డలు చూసి 'ఛీ ఇదిలా వేసుకుందేమిటి?' అనుకుందేగానీ తను అత్తగారిలా సమస్యను అర్థం చేసుకుని ఆమె చేసిన పని తనెందుకు చేయలేకపోయింది. ఛ తనకెలాగైనా బుద్ధిమాంధ్య మెక్కువవుతోంది అనుకుంటూ తన్ని తాను తిట్టుకుంది.

***

సంక్రాంతి వారంరోజులు వుందనగా సరస్వతమ్మ బెల్లం పాకంలో నువ్వులు కలిపి లడ్డూలు కట్టిస్తూ పెద్ద పెద్ద పళ్లాలలో పెట్టిస్తోంది. వినీత అక్కడే దీవాన్‌పై కూర్చుని అత్తగారు కొనిచ్చిన పట్టుచీరకి ఫాల్ కుట్టుకుంటోంది. ఇంతలో అక్కడికి వాళ్ల కారు డ్రైవర్ మోతీలాల్ వచ్చి ఏదో అడగాలనుకున్నట్లుగా చేతులు నలుముకుంటూ నిలబడ్డాడు.

"ఏరా మోతీ! నీ పెళ్లాం ఎలా వుంది?" అనడిగింది సరస్వతమ్మ.

"బాగానే వుందమ్మా. నా ఒక్కడి జీతం ఖర్చులకు సాలడంలేదమ్మా. అందుకే నా పెళ్లాం జుమ్కీకి కూడా మీకాడే ఏదైన పనుంటే సూపెట్టండమ్మా" అన్నాడు వాడు.

"దాని మొహం. అదేం పని చేస్తుందిరా. అయినా ఇప్పుడిక్కడ అది చేయదగ్గ పనులేం లేవు గానీ తర్వాత చూద్దాంలే" అన్నది.

అదంతా వింటున్న వినీత వెంటనే "మోతీలాల్! నా స్వంత పనులకోసం నాకొక మనిషి కావాలి. నీ భార్య ఖాళీగా వుందన్నావ్ కదా. రేపట్నుంచి పనిలోకి పంపించు'' అన్నది.

ఆమె మాటలు వింటూనే మోతీలాల్ కాస్త భయంగా సరస్వతమ్మ వైపు చూసాడు. ఆమె ముఖంలో చెక్కు చెదరని చిరునవ్వు ఉండడంతో అది ఆమోదముద్రే అన్నట్లుగా అన్పించి "సరేనమ్మగారూ రేపట్నుంచి దాన్ని పనిలోకి పంపుతాను'' అని వెళ్లిపోయాడు.

అన్నట్లుగానే తెల్లవారి జుమ్కీని పనిలోకి పంపాడు వాడు. నాలుగైదు రోజులు గడిచాక ఒకనాడు వినీత జుమ్కీ సహాయంతో తన బీరువా సర్దుకుంటోంది. ఆమె బీరువాలోని చీరలు చూసి జుమ్కీ కళ్ళు చెదిరిపోయాయి. వాటి వంక ఆశగా, ఆబగా చూస్తూ "అమ్మగారూ నాకు పండక్కి ఓ పాత చీర సూసి ఇవ్వండమ్మా" అన్నది.

తన గొప్ప చూపించే తరుణమొచ్చిందని సంతోషిస్తూ "నువ్వింటికెళ్ళేటప్పుడు చెప్పి వెళ్ళు. ఒకటేం ఖర్మ. రెండు చీరలు తీసుకెళ్లవుగాని" అన్నది వినీత.

వినీతకు ఎప్పటి ఫ్యాషన్ ప్రకారం అప్పుడే మార్కెట్‌లోకి వచ్చిన కొత్త చీరలు కొంటూ కట్టుకోవడం ఇష్టం. రెండు గాడిరంగు చీరలు, వాటితో పాటు పౌడరు డబ్బా, కొన్ని గాజులూ తీసిచ్చింది. ఇవన్నీ ఇచ్చినా కూడా అది వెళ్లకుండా తన డ్రెస్సింగ్ టేబుల్ వైపు చూస్తూ నిలబడింది. దానికింకా ఏం కావాలో అర్థం కాక అది చూస్తున్న వైపు దృష్టి సారించింది. అక్కడ తను వాడే సెంటు బాటిల్స్ ఉన్నాయి. ఓ ఇదా సంగతి! అనుకుంటూ వాటిల్లోంచి సగం సగం వాడేసిన సెంటు బాటిల్స్ రెండు తీసి దాని చేతిలో పెట్టింది.

అప్పుడది తృప్తి చెంది 'దండాలమ్మా' అంటూ వెళ్లిపోయింది. ఆ తరువాత అది మళ్లీ తన కంటబడలేదు. రెండురోజుల తరువాత మోతీలాల్‌ని అడిగింది 'జుమ్కీ పనిలోకి ఎందుకు రాలేదని?'

"దానికి జ్వరం వచ్చి పడుకుందమ్మా" కోపపు చూపులతో పొడిపొడిగా చెప్పాడు వాడు.

ఆమెకు వాడి ప్రవర్తన వింతగా తోచింది.

***

ఆ తరువాత పండుగ రానే వచ్చింది. భోగి, సంక్రాంతి, కనుమ పండుగ. ఇలా మూడురోజులూ ఘనంగా జరుపుకున్నారు.

ఆ రోజు వినీత పుట్టింటివారిని కూడా ఆహ్వానించారు. బస్తీ నుంచి వచ్చిన వాళ్లకు అందమైన గొబ్బెమ్మలను అమర్చిన రంగవల్లులతో నిండిన ఆ లోగిలీ, సరస్వతమ్మ చేయించిన కమ్మని పిండివంటలు, ఆమె అతిథి మర్యాదలూ అన్నింటికంటే ముఖ్యంగా కోడలిపై ఆమె చూపించే వాత్సల్యం వాళ్లకు బాగా నచ్చాయి. మూడురోజుల పండుగ సందడి ముగిసింది. ఎప్పటిలాగే అందరూ రోజువారీ దినచర్యల్లో పడిపోయారు.

ఓరోజు ఇంకా తొలగని చీకట్ల మధ్య విడివడని పొగమంచు తెరలను చీల్చుకుంటూ లీలగా ఏవో అరుపులూ, పెడబొబ్బలు, భర్త కౌగిలిలో ఆదమరచి గాఢనిద్రలో వున్న వినీత చెవులకు సోకడంతో ఆమె ఉలిక్కిపడి దిగ్గున లేచింది.

ఆ శబ్దాలు తమ ఇంటి ముందునుంచే అని గ్రహించి కప్పుకున్న రగ్గును తొలగించి నైటీతో అలాగే బయటకు పరుగెత్తింది. అప్పటికింకా పూర్తిగా తెల్లవారలేదు. వినీత వెళ్లేసరికి అంతకు ముందే లేచిన సరస్వతమ్మ అప్పుడే పనిలోకి

వస్తున్న మణెమ్మ, నాగమ్మా అక్కడే వున్నారు.

ఇంటి ముందు జుమ్కీని జుట్టు పట్టుకుని లేవ దీస్తూ వీపుపై దబదబా బాదుతున్న మోతీలాల్ కన బడ్డాడు. జుమ్కీ మొన్న తనిచ్చిన పల్చటి ఎర్రరంగు చమ్కీ చీర కట్టుకుని వీపు, ఛాతీ కనబడేలా రవికె వేసుకుని వుంది. వాడు కొట్టే దెబ్బలకు ఓర్చుకోలేక అది శోష వచ్చి పడిపోయేలా వుంది.

ఇక వినీత ఊరుకోలేక "ఆగు మోతీలాల్. దాన్నెందుకలా కొడుతున్నావు?'' అని అడిగింది.

"చాల్చాల్లేవమ్మా చేసిందంతా చేసి... మీకో దండం తల్లీ. మీలాంటి గొప్పోళ్ళు కట్టుకునే ఈ సీనాంబరాలు మాకేమొద్దు తల్లీ. ఏదో ఒళ్ళు కప్పు కునే గుడ్డలుంటే సాలు. మొదలే నా పెళ్లాంది పెడ బుద్ధి. దానికితోడు మీరాయాల్ల ఈ సీరలిచ్చిండ్రు. ఆకడ్నించి అద్దంలో సూసుకోవడం, సెంటు రాసు కోడం, దార్లెంట వయ్యారంగా తిరగడం. ఇయన్నీ సూస్తున్న ఆ రికార్డింగ్ డాన్సు గవర్రాజుగాడు దీన్ని తీసుకెళ్లి వాడింట్లో వున్న నిలువుటద్దం ముందు నిల బెట్టి నువ్వెంత అందంగా వున్నావో సూడు అని పొగ రాజేసి నువ్వీ ఊళ్ళో ఉండదగ్గదానివి కాదని, సిని మాలో చేర్పిస్తానని రాత్రికి రాత్రే లేవదీసుకుని పోతుంటే నాకనుమానం వచ్చి కాపుకాసి పట్టు కున్నా. లేకపోతే దీని బతుకు బుగ్గి అయ్యేది. లేచిపో యినదాని మొగుడిగా ఊరందరూ నాపై ఊసే వాళ్ళు.'' ఇక వాడి వాగ్దాటికి ఆగలేక వినీత తేలుకు ట్టిన దొంగలా అక్కడ్నించి మెల్లగా జారుకుంది. ఇక ఆ తరువాత సరస్వతమ్మ ఎలా వాళ్ళని సమాధాన రచిందోగానీ కాసేపటికి సద్దుమణిగింది.

ఆ తరువాత సూర్యప్రకాశ్ లేవడంతో అతనికి కాఫీ కలుపుదామని కిందకి వచ్చి వంటింట్లోకెళ్లబో యిన వినీతకు ఏవో మాటలు వినిపించడంతో ఆగింది.

"నేనప్పుడే అనుకున్నానే. చిన్నమ్మగారు పిచ్చో రిలా ఉన్నారు. బిచ్చమెత్తేటోడికి బంగారు పళ్లెం ఇచ్చినట్లుగా మారుసీరలేని దానికి మేడగట్టి ఇచ్చిన ట్లుగా ఈ ఇషయం దేనికో మూడుతుందని నాకా నాడే తెలుసు'' అని మణెమ్మతో చెప్తూ కిసుక్కున నవ్వుతోంది నాగమ్మ.

ఆ మాటలు విన్న వినీతకు కోపానికి బదులుగా కళ్లల్లో చివ్వున నీళ్లు చిమ్మాయి.

"నీతా! త్వరగా కాఫీ పంపించు. నేను స్నానానికి వెళ్లాలి'' ప్రకాశ్ మాటలు విని తేరుకుని వంటింట్లోకి వెళ్లి తనే కాఫీ కలిపి బయటకు వచ్చింది.

అక్కడ గుమస్తా చలమయ్య చేతులు కట్టుకుని వాలుకుర్చీలో కూర్చున్న సరస్వతమ్మ దగ్గర విన యంగా నిలబడి వున్నాడు.

"చూడు చలమయ్యా! నువ్వు ఈ రోజే మాను కోట వెళ్లి అక్కడ కాలేజీలో మన పాలేరు రంగయ్యా కొడుకు పరీక్ష ఫీజు కట్టి రావాలి. అందుకే నిన్ను ఈ రోజు త్వరగా రమ్మన్నాను'' అంది.

"అలాగే అమ్మగారు. కానీ ఆ ఫీజు డబ్బులు వాళ్లకే ఇచ్చేస్తే వాళ్ళే వెళ్లి కట్టుకుంటారుగా. మనకెం దుకమ్మగారూ ఈ శ్రమ'' అన్నాడు.

"వద్దు చలమయ్యా. రంగయ్య ఫీజు కట్టలేని పరిస్థితిలో వాడి చదువు ఆగిపోయే పరిస్థితి రావడం వల్లనే ఒక మంచి విద్యార్థి భవిష్యత్తు చెడకుండా ఉండాలనే సదుద్దేశ్యంతో నేనీ బాధ్యత తీసుకుని చదివిస్తున్నాను. నా దగ్గరేదో డబ్బు మూలుగు తోంది కదా అని వాళ్ల చేతికిస్తే తేరగా వచ్చిన ఆ డబ్బు చూసి వీళ్ల లేమిలో ఎన్నో అవసరాలు ముందు నిలబడతాయి. నేనిచ్చిన డబ్బు ఆ అవస రాలకు వాడుకుంటే నేను అపాత్రదానం చేసినదాన్న వుతాను. అపాత్రదానం అనర్థదాయకం చల మయ్యా. అదే నేను తంచనుగా ఏ ఏటికాయేడు ఫీజులు కట్టి పుస్తకాలు కొనిస్తే వాడి చదువు నిరాటం కంగా పూర్తయి ప్రయోజకుడు అవుతాడు. అలాగే వాడికి అవసరమైన పుస్తకాలు కూడా కొనిచ్చి రశీ దులు భద్రంగా పట్టుకురా'' అని అతని చేతిలో డబ్బు వుంచింది సరస్వతమ్మ.

ఒళ్లంతా చెవులు చేసుకుని ఆ మాటలు వింటూ కాఫీ కప్పు తీసుకుని మేడపైకి వెళ్లింది వినీత.

***


ఆ రోజు రథసప్తమి. అత్తగారు చెప్పినట్లుగా తల స్నానం చేసి దేవుడి దగ్గర దీపం వెలిగించి నైవేద్యం పెట్టి పూజగదిలోంచి బయటకివచ్చింది వినీత.

కొడుక్కి వడ్డిస్తున్న సరస్వతమ్మ కోడల్ని దగ్గ రకు పిలిచింది.

"చూడమ్మా! ఈరోజు రథసప్తమి. చాలా మంచి రోజు. అందుకే ఇకనుంచీ ఈ ఇంటి బాధ్యత నీకు అప్పగిస్తున్నాను'' అంటూ తాళం చెవుల గుత్తి ఆమె చేతిలో వుంచి "నాకూ ఏళ్ళు మీదపడ్డాయి. ఇకనైనా ఈ బాధ్యతల నుండి వైదొలగి కృష్ణా రామా అను కుంటూ హాయిగా ఉండాలనుకుంటున్నాను'' అన్నది.

ఆ మాటలు వింటూనే ఉలిక్కిపడ్డ వినీత "అత్తయ్యా! అపాత్రదానం అనర్థహేతువు. మీలాంటి అనుభవజ్ఞుల చేతికింద ఓ పదేళ్లయినా ఉండి పాఠాలు నేర్చుకుంటేగానీ మీరప్పగించే ఈ బాధ్యతకి అర్హురా లిని కాను'' అంటూ ఆ తాళం చెవుల గుత్తిని సర స్వతమ్మగారి చెం గుకి ముడివేసింది వినీత.

★



## అసలు సంగతి

నేపాలీ భామ మనీషా కొయిరాలా కొత్త దర్శకుడు విశాల్ భరద్వాజ్‌కి కితాబులి స్తోంది. కొంతమంది తారలకి కొంతమంది దర్శకులంటే తగని మక్కువ. ఎందుకంటే వారి దర్శకత్వంలో వచ్చే, వచ్చిన చిత్రాలు వారికి మంచి బ్రేక్‌నిచ్చి ఉండొచ్చు. విశా ల్‌తో కలిసి ఒక సినిమా చేయాలని తెగ ఉత్సాహంగా ఉంది మనీషా. ఈమెతో ఎంతో సన్నిహితంగా మెలిగే దర్శకుల్లో విశాల్ చేరి పోయాడు. అయితే ఈమె ఎంతకాలం ఇత నితో సన్నిహితంగా ఉంటుందో అని అంతా ఎదురుచూస్తున్నారు.

